వాయిస్ టుడే

హైదరాబాద్
బుధవారం, 21 మే 2025



## విద్యార్థులు చదువుతో పాటు ఇతర నైపుణ్యాలు పెంచుకోవాలి : ఐటిడిఏ పిఓ బి. రాహుల్

భద్రాచలం, మే 20 ( వాయిస్ టు డే ) : ప్రతి విద్యార్థిని చదువు తో పాటు తనకు నచ్చిన క్రీడలు, కళల పట్ల కూడా మక్కువ చూపించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మీలోని ప్రతిభను నైపుణ్యాలను పదిమంది గుర్తుంచుకునే విధంగా ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. మంగళవారం ఐటీడీఏ ప్రాంగణంలోని కేజీబీవీలో ఈనెల 5వ తేదీ నుండి 15 రోజులు పాటు జరిగిన సమ్మర్ క్యాంపు ముగింపు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మీ తల్లిదండ్రులు మా పిల్లలు బాగా చదివి ప్రయోజకులవుతారని అనే నమ్మకముతో ఉంటారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా తప్పనిసరిగా మీరందరూ బాగా చదివి వృద్ధిలోకి రావాలని, సమ్మర్ క్యాంపులు నిర్వహించేది విద్యార్థినిలలో వారిలో దాగివున్న ప్రతిభ మరియు నైపుణ్యాలను వెలికి తీసి వారిని ఉత్తములుగా తీర్చిదిద్దడానికి ఇటువంటి క్యాంపులు నిర్వహిస్తారని దానిని విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని అలాగే ఇప్పటి నుండే భవిష్యత్తులో మీరు ఏమి కాదల్చుకున్నారో ఒక గోల్ అనేది ఏర్పాటు చేసుకోవాలని, అందుకు తగినట్లు కష్టమైన పనినైనా ఇష్టంగా ఎలా చేస్తామో అలాగే చదువులో కూడా ముందుండాలని అన్నారు. ఈ 15 రోజులు సమ్మర్ క్యాంపులో జిల్లాలోని కేజీబీవీ లో చదివే విద్యార్థినిలు మీరు చదివే సబ్జెక్టులతో పాటు యోగ, డాన్స్, వివిధ క్రీడలు మరియు కుట్లు, అల్లికలు, కంప్యూటర్ శిక్షణ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ శిక్షణలు తీసుకున్నందున తప్పనిసరిగా వాటిని అశ్రద్ధ చేయకుండా ప్రతిరోజు మీ ఇంటి వద్ద రిహర్సల్ చేస్తూ ఉండాలని అన్నారు. అనంతరం విద్యార్థినిలు ఈ 15 రోజుల శిక్షణలో నేర్చుకున్న అంశాలను, వారి అనుభవాలను అధికారులకు ప్రదర్శన రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వర చారి, ఎంఈఓ రమ, కొత్తగూడెం జి సి డి వో అన్నామని పాల్గొన్నారు.



## నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలి

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మే20: జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని ఏఐటీయూసీ, ఐఎఫ్టియు సంఘం ఆధ్వర్యంలో ఈరోజు దేశవ్యాప్త సమ్మె వాయిదా పడినందుకు అన్ని కార్మిక సంఘాల పిలుపుమేరకు నిరసన కార్యక్రమము లో భాగంగా మున్సిపల్ కార్మికులు,హమాలీ కార్మికులు,బీడీ కార్మికులు,రైతు కూలీలతో కలిసి ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటియుసి,ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు ఎండి ఉస్మాన్,చింత భూమేశ్వర్, మాట్లాడారు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులకున్న 44 కార్మికుల చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులుగా చేసినారు 8 గంటల పని దినాలను కాకుండా రోజుకు 12 గంటలు పని చేయాలని కేంద్ర ప్రభుత్వం యాజమాన్యాలకు వత్తాసు పలుకుతుంది దీని వలన కార్మికులకు నష్టం జరుగుతుందని అన్నారు దేశంలో ఒక పక్కా నిరుద్యోగం పెరుగుతుంటే ఉపాధి పెరుగుదల1.5 శాతం మాత్రమే అంటే దేశంలో నిరుద్యోగ భూతం ఎంత దారుణంగా కారాల నృత్యం చేస్తుందో ఊహించుకోవచ్చు పురుష కార్మికులు రోజుకు 242 రూపాయల వరకే సంపాదిస్తున్నారు మహిళా కార్మికులు 159 రూపాయల వరకే సంపాదిస్తున్నారు అని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఈరోజు మెటుపల్లి పట్టణంలో ఏఐటియుసి,ఐఎఫ్టియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని కార్మిక సంఘాలు ఏఐటీయూసీ, ఐఎఫ్టీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## భీమదేవరపల్లి మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

భీమదేవరపల్లి, మే 20,( వాయిస్ టుడే ప్రతినిధి): భీమదేవరపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గ్రామ శాఖ అధ్యక్షుడు ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, రవాణా బీసీ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారి సహకారాలతో భీమదేవరపల్లి గ్రామంలో పోలు ఐలయ్య 42000 ముడిదొడ్డి కావేరి 35000 గుండేటి సునీత 13000, గుండేటి వికాస్ 14000, మంగళవారం రోజు భీమదేవరపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి సదానందం ఇందిరమ్మ కమిటీ మెంబర్లు డబ్బా శంకర్, మాచర్ల సదానందం, చాగంటి వెంకటేశ్వర్లు, ఎలుక పెల్లి ప్రేమలత, మార్పాటి సింధు మారుపాటి శ్రీనివాస్ రెడ్డి, మాచర్ల కుమారస్వామి, పచునూరి కర్ణాకర్, ఎలుక పెల్లి శ్రీనివాస్, ఎలుక పెల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టాం

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**పెద్దల చట్టం ధరణి, పేదల చట్టం భూ భారతి**

**ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే లక్ష్యంగా భూ భారతి చట్టం**

**6 వేల ప్రైవేట్ సర్వేయర్ల నియమించి అవసరమైన శిక్షణ అందిస్తాం**

**ప్రతి రెవెన్యూ గ్రామంలో జూన్ 2 నుంచి రెవెన్యూ అధికారి నియామకం**

**తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు 5 అంచెల వ్యవస్థ ఏర్పాటు**

**ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామంలో భూ భారతి చట్టం పై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న మంత్రి పొంగులేటి**




పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మే 20 వాయిస్ టుడే: దేశానికి ఆదర్శంగా ప్రభుత్వ రూపొందించిన భూ భారతి చట్టం నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి , ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం - 2025 పై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్ %ఢ%పబ్లిక్ రిలేషన్స్) హర్కర వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ టి.భాను ప్రసాద్ రావు లతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వ పెద్దలు స్వార్థ పూరితంగా నాలుగు గోడల మధ్య ఎవరి అభిప్రాయాలు తెలుసుకోకుండా ధరణి చట్టం తయారు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం దేశంలోనే 18 రాష్ట్రాల్లోనే 20 చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి వేల మంది ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని వారి కోరిక మేరకు భూ భారతి చట్టం తయారు చేశామని అన్నారు. రాష్ట్రంలోనే ప్రతి రైతుకు భరోసా భద్రత కల్పించాలని ఎన్నో రాత్రులు శ్రమించి, మేధావులతో చర్చించి, ఒక్క రోజు ఆలస్యం జరిగిన పేదలకు మంచి జరగాలనే తపనతో భూ భారతి చట్టాన్ని తయారు చేశామని తెలిపారు. భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో రెవెన్యూ చట్టం తయారు చేయాలన్న ఆదర్శంగా ఉండే విధంగా భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని, దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం నిలుస్తుందని అన్నారు. గత ప్రభుత్వం ధరణి చట్టం తెచ్చి 3 సంవత్సరాలు గడిచిన రూల్స్ తీసుకుని రాలేదని, తమ ప్రభుత్వం భూ భారతి చట్టం రూల్స్ ప్రవేశపెట్టిందని, ఈ నిబంధనల ప్రకారం సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు. పెండింగ్ ఉన్న సాధా బైనామా చట్టం సమస్యలకు భూ భారతి ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం సాదా బైనమా దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ధరణి చట్టంలో సాదా బైనమా గురించి అసలు పెట్టలేదని అన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను, వీఆర్ఏ, వీఆర్ఓ వ్యవస్థను పూర్తిగా కుప్పకూల్చారని, ప్రజా ప్రభుత్వంలో గ్రామానికి ఒక రెవెన్యూ అధికారమే జూన్ 2 నాటికి నియమిస్తామని, ప్రతి సంవత్సరం రెవెన్యూ రికార్డు మాన్యువల్ గా రాసి గ్రామంలో నోటీసు బోర్డుపై అతికిస్తామని మంత్రి తెలిపారు.

భూ సరిహద్దులతో పాటు భూమి కొలతలు పూర్తిగా వండే విధంగా రిజిస్ట్రేషన్ వ్యవస్థలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు. కర్ణాటక రాష్ట్రం విధానాలను ఆలోసరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాలలో 6 వేల లైసెన్స్ ప్రైవేటు సర్వేయర్లను ఏర్పాటు చేస్తున్నామని , వీరికి మరో వారం రోజులలో శిక్షణ ప్రారంభం అవుతుందని అన్నారు. తమ భూములు ధరణి వల్ల ఇంకా తమ పేరిట నమోదు కాలేదని అనేక మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ధరణి చట్టం వల్ల ప్రజలు అధికారుల వద్దకు వెళ్లాల్సి ఉండేదని, కానీ భూ భారతి చట్టం వల్ల ప్రజల వద్దకే అధికారులు వారి వారి గ్రామాలకు వచ్చి ఒక్క రూపాయి తీసుకోకుండా భూ సమస్యలను పరిష్కరిస్తారని మంత్రి తెలిపారు. కోర్టులో లేని ప్రతి భూ సమస్య పరిష్కరించడమే భూ భారతి ముఖ్య ఉద్దేశం అన్నారు. ఎవరి పేరుతో ఎంత భూమి ఉందో అది వారికే చెందేలా చూస్తామన్నారు.

## కారు ఆటో డీ ఆటో డ్రైవర్ బానోతు వేణు మృతి

వాయిస్ టుడే ప్రతినిధి మే 21 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం జిల్లెల్లగడ్డ సమీపంలోనీ ప్రధాన రహదారిపై ఓ కారు, ఆటో ఎదురెదురుగా వేగంగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఆటో నుజ్జునుజ్జు కాగా, ఆటో నడుపుతున్న ఆటో డ్రైవర్ బానోతు వేణు (19) తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు వేణు హానుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన యువకునిగా గుర్తించారు. ప్రమాదం జరిగిన సమయంలో ఆటోలో ప్రయాణికులు ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అతని బంధువులు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట రహదారిపై ధర్నా కార్యక్రమం చేపట్టారు తమకు న్యాయం జరిగే వరకూ శవాన్ని పోస్టుమార్టం తరలించే విధంగా సహకరించమని తమ కు న్యాయం చేయాలని వేడుకున్నారు దేనికి పోలీసులు స్పందించి వారితో మాట్లాడి తగు న్యాయం చేస్తానని చెప్పారు పోలీసులు కూడా కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు విచారణలో ఇంకా విషయాలు తెలియాల్సి ఉంది.

## వెల్లుల్ల ఎల్లమ్మ హుండీ ఆదాయం 95,665



మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి.మే20: దేవాదాయ ధర్మాదాయ శాఖ వెల్లుల్ల గ్రామము మెటుపల్లి మండలం జగిత్యాల జిల్లా శ్రీ ఎల్లమ్మ దేవాలయం లో దేవాదాయ శాఖ వారి ఆధీనంలో తేదీ. 20-05-2025 ఈరోజు వివిధ సేవ టికెట్స్ ద్వారా వచ్చిన ఆదాయము 76850=00 (అక్షరాల డెబ్బై ఆరు వేల ఎనిమి ది వందల యాభై రూపాయలు )వచ్చినది. అమ్మవారి హుండీలు విప్పి లెక్కించగా వచ్చిన ఆదాయము 18815=00 (పద్దెనేంది వేయిల ఎంమింది వందల పదహేను రూపాయలు ) మిశ్రమ వెండి 45 గ్రాములు వచ్చినది మొత్తము ఆదాయము 95665=00 (తొంబాది ఐదు వేయిల అరువందల అరవై ఐదు) రూపాయలు వచ్చినది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ జగిత్యాల డివిజనల్ పరిశీలకులు ఎం.రాజ మొగిలి పర్యవేక్షణలో వివిధ ఆలయాల దేవాదాయ శాఖ డిప్యూటేషన్ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు కూకట్ల రాజేందర్ గుంటుక కేశవ్ పి. రవి ఆర్ గంగాధర్ మేత జమున పాల్గొన్నారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం కోసం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఏ లాంటి ఇబ్బంది లేకుండా దేవాలయం నిర్వాహణ చేయనైనది అని దేవాలయ కార్యనిర్వహణ అధికారి కే.కాంత రెడ్డి తెలిపారు.

## బిజెపి ప్రభుత్వం కార్పొరేట్, మతోన్మాద విధానాలు విడనాడాలి

### -సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా మే-20వాయిస్ టుడే: సార్వత్రిక సమ్మెను జూలై తొమ్మిది కి వాయిదా వేస్తూ, మంగళవారం దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలు చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు సుల్తానాబాద్ మున్సిపల్ ఆఫీస్ వద్ద ప్లే కార్డ్స్ తో నిరసన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ పహెల్గంలో ఉగ్రవాదుల హత్యాకాండ, కాశ్మీర్లో నెలకొన్న పరిస్థితులు, మన దేశం, పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణం లాంటి పరిస్థితుల్లో మే ఇరవై న జరగవలసిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జూలై తొమ్మిదికి వాయిదా వేస్తూ కేంద్ర కార్మిక సంఘాలు నిర్ణయం తీసుకున్నాయని, ఇలాంటి తీవ్రమైన పరిస్థితుల్లో నాలుగు లేబర్ కోడ్ల అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నదని, అందుకే మే ఇరవై న సమ్మెకు పట్టణ, మండల, జిల్లా కేంద్రాల్లో, పరిశ్రమల్లో, కంపెనీలలో నిరసన కార్యక్రమాలు చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని, ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపి, కార్మికులకు కనీస వేతనం నెలకి ఇరవై ఆరు వేలుగా నిర్ణయించాలని, కార్పొరేట్,మతోన్మాద అనుకూల విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే రోజుల్లో అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సమ్మె పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు లక్ష్మణ్, మల్లేష్, సురేష్, వినోద్, రామ్మూర్తి, నరసింగం, మధు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా హనుమాన్ జయంతోత్సవ వేడుకలు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా మే-20వాయిస్ టుడే: హనుమాన్ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని సుల్తానాబాద్ మండల కేంద్రంలోని పూసాల భక్త మార్కండేయ దేవాలయంలో వివిధ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం హనుమాన్ చాలీసా తో మొదలుకొని దేవాలయంలో అభిషేకం, అర్చనలు నిర్వహించిన అనంతరం హనుమాన్ జయంతోత్సవ ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆలయంలో హోమం భక్తులు హోమ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం హనుమాన్ మాల దారులకు భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు రెండు వందల మంది హనుమాన్ స్వాములు పూజ,భిక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ వలస నీలయ్య, భాస్కర్, శంకర్, పెగడ కిషన్, లతోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు పలువురు పాల్గొన్నారు..

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

## అవగాహన కల్పించిన హుస్నాబాద్ షీటిం బృందం




వాయిస్ టుడే మే 21 హుస్నాబాద్ ప్రతినిధి సిద్దిపేట జిల్లా: హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని " పోతారం %వా% గ్రామంలో" ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కార్మికులకు వద్దకు వెళ్లి మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, సోషల్ మీడియా గురించి, అపరిచిత వ్యక్తుల గురించి, సామాజిక రుగ్మతల గురించి, అవగాహన కల్పించిన హుస్నాబాద్ షీటీమ్ బృందం సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి వాట్సప్ కు వచ్చే ఎలాంటి లింకులు ఓపెన్ చేయవద్దు ఎవరైనా బ్యాంకు అధికారులని మాట్లాడితే బ్యాంకు ఎకౌంటు డీటెయిల్స్ ఎవరికీ తెలుపవద్దు చాలా జాగ్రత్తగా ఉండాలి అనుకోకుండా ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 ఫిర్యాదు చెయ్యాలి జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి

ఏదైనా సంఘటన జరిగితే మహిళలు మౌనం వీడి పోలీసులకు తెలియపరచాలి మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుంది సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

**అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు**

ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి అమాయక ప్రజలను చూసి ఇది ఇస్తాము అది ఇస్తాము కొన్ని డబ్బులు పెడితే ఎక్కువ డబ్బులు వస్తాయి అని మోసం చేసేవారు ఉంటారు జాగ్రత్తగా ఉండాలి

ప్రజలకు మహిళలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు,

సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు సూచించారు. పిల్లలను వేసవికాలం అయినందున ఎటుపడితే అటు మరియు ఈతకు పంపవద్దని సూచించారు. రాత్రి సమయాలలో ఇంటికి తాళం వేసి ఇంటి ముందర లేదా డాబాపై పడుకునే అలవాటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళలు వ్యవసాయ పనులపై ఒంటరిగా వెళ్లేటప్పుడు వంటిపై బంగారం ఉంటే దొంగతనం జరిగే అవకాశం ఉంటుంది జాగ్రత్త పడాలి మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించిన హుస్నాబాద్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య మహిళ కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ,